క్లుప్తంగా

రూ.30 లక్షలతో సీసీరోడ్డు

పామూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. పామూరు రెండో సచివాలయం పరిధిలోని ఎస్టీకాలనీలో రూ.30 లక్షలతో అంతర్గత సీసీరోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. అంతర్గత సీసీరోడ్ల నిర్మాణంతో పామూరుకు మహర్దశ పట్టనుందన్నారు. పార్టీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్‌యాదాల వెంకట సాయికిరణ్, కోటపాటి రవికుమార్‌రెడ్డి, ఓగూరి ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మునీర్ పాల్గొన్నారు.

రేషన్ షాప్‌పై 6ఏ కేసు

టంగుటూరు: మండలంలోని వాసేపల్లిపాడులో రేషన్ దుకాణంపై 6ఏ, క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. వాసేపల్లిపాడు-19 రేషన్ దుకాణాన్ని లింగంగుంట సుబ్బులు పేరుతో ఆమె కుమారుడు రవిబాబు నిర్వహిస్తున్నాడన్నారు. ఫిబ్రవరి నెలకు సంబంధించిన 47.50 కిటాళ్ల బియ్యం, 372 పంచదార ప్యాకెట్లు, 349 కందిపప్పు ప్యాకెట్లు దుకాణంకు చేర్చకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు విచారణలో నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేశామని వివరించారు. ఈ పాస్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గృహ సారథులే రథ సారథులు

సీఎస్‌పురం: గృహ సారథులే రథ సారథులుగా మారి పార్టీని ముందుకు నడిపించాలని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని గృహ సారథులకు స్థానిక ఆర్‌ఎంఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి లక్షల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. గృహ సారథులు వారికి కేటాయించిన గృహాలకు వెళ్లి ప్రభుత్వంలో వారికి చేకూరిన లబ్ధిని వివరించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

టీడీపీ విష ప్రచారాలు తిప్పికొట్టండి

ప్రభుత్వంపై టీడీపీ నేతల విష ప్రచారాలను గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తిప్పికొట్టాలన్నారు. గత మూడున్నరేళ్ల కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిందన్నారు.



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు దోచుకున్నాయి తప్ప ప్రజల గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. గృహ సారథులు చేపట్టాల్సిన పనులపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డిలను సన్మానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, యూత్ అధ్యక్షుడు ఎం అటేలయ్య, నారాయణస్వామి, వీరభద్ర వీరాంజనేయ స్వామి ఆలయాల చైర్మన్లు దుగ్గిరెడ్డి జయరెడ్డి, మూరం మొరార్జి, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, డైరెక్టర్ వాడా లక్ష్మిరెడ్డి, జాతీయ విద్యారత్న షేక్ గౌస్, మండల కో ఆప్షన్ పఠాన్ మహబు, ఇతర నేతలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడున్నరేళ్లలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి వివరించాలన్నారు. అందరం సైనికుల్లా పని చేసే పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాం మొత్తం అవినీతిమయమేనని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 98 శాతం హామీలను సీఎం నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, కన్వీనరు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డిద, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి. గురుప్రసాదు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, కొదమల బెంజి, సానికొమ్ము, సర్పంచ్ కత్తిరాజారావు, రంగనాయకులరెడ్డి మండల మహిళా సంఘ అధ్యక్షులు కస్తాల బేబీ, బీసీ సెల్ అధ్యక్షుడు గంగరాజు, రైతు సంఘ నాయకులు సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

కనిగిరి రూరల్: రాష్ట్రంలోని ఆలయాల్లో నాయి బ్రాహ్మణులకు బోర్డు మెంబర్లుగా అవకాశం కల్పించడం హర్షణీయమని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చింతలపుడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి చెరుకూరి చిన కాశయ్యలు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రికి నాయిబ్రాహ్మణులు రుణపడి ఉంటామన్నారు. ఈ ఆర్డినెన్స్‌కు కృషి చేసిన రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘ డైరక్టర్లు తొండమల్ల పుల్లయ్య, మల్కాపురం కనకారావు, ధరణికోట లక్ష్మీ నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళా డైరక్టర్ చెరుకూరి జయలక్ష్మి, ముసలిమడుగు గురవయ్య, పాలూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- గృహ సారథులతో వరికూటి అశోక్‌బాబు

మద్దిపూడి: గ్రామస్థాయిలో నియమితులైన గృహ సారథులు వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడారు. సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులైన కుటుంబాలకు చేరువయ్యే విధంగా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో గత టీడీపీ పాలనకు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతీరును ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని చంద్రబాబునాయుడు ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. బాబు హయాంలో రైతులు అష్టకష్టాలు పడ్డారని గుర్తుచేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పేదప్రజల జీవన స్థితి గతులు తెలుసుకుని, ప్రతి ఇంటికీ మేలు చేశారన్నారు. భూసమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన తన 14 ఏళ్ల పాలనలో చంద్రబాబుకు ఏనాడైనా వచ్చిందా అని ప్రశ్నించారు. పేదల భవిష్యత్ బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, దొడ్డాలి మల్లికార్జున, కొమర రమణయ్య, మద్దిపూడి శ్రీనివాసులు, వాకా బాలకృష్ణారెడ్డి, సూరే రాఘవరెడ్డి, కరేటి బాలరాజు, డి.శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

మద్దిపూడి: కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కోరారు. మండలంలోని కూచిపూడి గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అశోక్‌బాబుకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శివాలయంలో పూజల అనంతరం అశోక్‌బాబు దళితవాడ, బీసీ కాలనీ, చెంచిరెడ్డిపల్లెలో ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఎప్పుడు హామీలిచ్చినా మోసం చేయడమేగానీ నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. మాట మీద నిలబడే వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన హామీలు 98 శాతం నెరవేర్చారన్నారు. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలు మంచివేనా? గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించారా? అని అశోక్‌బాబు కూచిపూడి గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి(టీడీపీ సానుభూతిపరుడు)ని అడగడంతో 'పాలన చాలా బాగుందయ్యా.. గతంలో పింఛను కోసం పడిగాపులు కాసేవాడిని, ఇప్పుడు వలంటీర్ తెల్లవారుజామునే ఇంటికి వచ్చి డబ్బు ఇస్తున్నాడు. ప్రతి కుటుంబానికి మేలు జరిగింది. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి రావాలయ్యా' అని సంతోషంగా చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బీవీ భాస్కర్‌రెడ్డి, డి.మల్లికార్జున, ఎస్తెలమూరి బాలచెన్నారెడ్డి, యు.శ్రీధర్‌రెడ్డి, యు.కొండారెడ్డి, ఉండేల ప్రతాప్‌రెడ్డి, తాళ్ల వెంకటరెడ్డి, బి.లోకయ్య, పి.లాజర్, ఎం.మాలకొండయ్య, ఈర్ల కోటేష్, ఈర్ల లక్ష్మయ్య, ఓబులేసు, యు.సుబ్బారెడ్డి, ఎం.నరసింహ, ఈర్ల కోటయ్య, వై.రామచంద్రారెడ్డి, యు.సుబ్బరామిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని గ్రామ సచివాలయాల వద్ద నిర్వహిస్తున్న మొబైల్ ఆధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడు గ్రామ సచివాలయం వద్ద నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఎంతో మందికి అర్హత ఉన్నా ఆధార్ లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారని, ముఖ్యంగా పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారికి ఆధార్ కార్డులు లేనట్లు గుర్తించామన్నారు. వీరిలో ఎస్టీలు అధికంగా ఉన్నారన్నారు. బుధవారం ఎడ్లూరుపాడు, పైడిపాడు, వర్ధినేనివారిపాలెంలోని గ్రామ సచివాలయాల వద్ద మొబైల్ ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శివరాత్రి ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం: నారాయణస్వామి ఆలయ శివరాత్రి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ నెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 12 నుంచి 18 వరకు నారాయణస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఆర్‌ఎంఎస్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన గృహ సారథుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నారాయణస్వామి శివరాత్రి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సంక్షేమంతో జన నీరాజనం

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో ప్రజలు ఆనంద నీరాజనం పలుకుతున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని రెండో సచివాలయం పరిధిలోని 5వ వార్డు చింతలపాలెంలో మంగళవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. స్థానికులు రోడ్లు, కాలువలు, తదితర సమస్యలు విన్నవించగా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావును ఆదేశించారు. తొలుత ఎమ్మెల్యేకు కౌన్సిలర్లు నక్కా ఉమాదేవి, రామనబోయిన ప్రశాంతి, పెన్నా నాగమ్మ, నాయకులు రత్తమ్మ, పాపసాని కృష్ణారెడ్డి, చంద్రమౌళేశ్వరరెడ్డి, పెన్నా పెద నాగయ్య, కొలగాని సుబ్బయ్య, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పులి రాజు, బేరి భాస్కర్‌రెడ్డి, యోగిరెడ్డి, తమ్మినేని శ్రీను, మేకల రాజు, నక్కా రామకృష్ణా లు స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళి, కౌన్సిలర్లు దేవరాజ్, దేవకి సత్యావతి, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, రామారావు, మీరావలి, ఖాజా, మురళి, వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీరాం సతీష్, షఫీ, స్థానిక నాయకులు రంతుల్లా, పఠాన్ షరీఫ్, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, పొంకం రాములు, ముత్తముల సుబ్బారెడ్డి, తోటా మాలకొండారెడ్డి, మీరామొహిద్దీన్, కనమర్ల కృష్ణారెడ్డి, రాజు, చిన కాశయ్య, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, జిలాని, గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రసూల్, జానీ, రవి, తదితరులు పాల్గొన్నారు.



చింతలపాలెంలో ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

బీకేవీ రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలి

కనిగిరి రూరల్: బెంగళూరు, కడప, విజయవాడ (బీకేవీ) రోడ్డు నిర్మాణానికి రైతులు భూ సేకరణలో సహకరించాలని ఆర్డీఓ సందీప్‌కుమార్ అన్నారు. మండలంలోని చిన అలవలపాడులో రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న మాచవరం రైతులతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం తక్షణం చెల్లిస్తామన్నారు. రైతులకు ఎమైనా సందేహాలుంటే లిఖిత పూర్వకంగా వివరించాలన్నారు. పలువురు రైతులు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. తహసీల్దార్ యు పుల్లారావు, ఫారెస్ట్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించాలి

కనిగిరి రూరల్: విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పించాలని జిల్లా ఫ్లోరోసిస్, ఎస్‌సీడీ అధికారి అనీల్‌కుమార్ అన్నారు. పట్టణంలోని మాచరం పీహెచ్‌సీలో ఫ్లోరోసిస్‌పై ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా సీ విటమిన్ వచ్చే పదార్థాలు తినడం వల్ల దంత ఫ్లోరోసిస్‌ను కొంత మేర నివారించవచ్చన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో సర్వేలు నిర్వహించి ఫ్లోరైడ్ బాధితులను గుర్తించాలన్నారు. వారికి కావాల్సిన ప్రత్యేక పరికరాలకు దరఖాస్తులు చేయిస్తే ప్రభుత్వం వారికి వాకర్స్, స్టిక్స్, చైర్స్ తదితర సామాగ్రి అందచేస్తోందన్నారు. అనంతరం పాలవరంలో ఫ్లోరైడ్ బాధితురాలికి వాకర్స్‌ను అందచేశారు.

హనుమంతునిపాడు: మండలంలోని కొండారెడ్డిపల్లి ఉప ఆరోగ్య కేంద్ర పరిధిలో ఫ్లోరోసిస్ వ్యాధిపై జిల్లా ఫ్లోరోసిస్, ఎస్‌సీడీ అధికారి అనీల్‌కుమార్ అవగాహన కల్పించారు. అనంతరంతీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కాళ్లు, నడుము, చేతులు వంకర్లున్న వారికి బెల్టులు అందజేశారు. డాక్టర్ సందీప్, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, ఏఎన్‌ఎం దొరసానమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

టంగుటూరు: ప్రజలు కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు బాలాజీ అశోక్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కుష్టు వ్యాధిపై మంగళవారం అవగాహన కల్పించారు. డాక్టర్ బాలాజీ అశోక్ మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేశ్వరరావు, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మద్దిరాల మమత, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీలోని బీసీ బాలుర వసతి గృహంలో మంగళవారం వైద్యాధికారి చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నలుగురు విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ శ్రీనివాసరావుకు సూచించారు. ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌ఆలీ, ఎంఎల్‌హెచ్‌పీ తేజస్వి, ఏఎన్‌ఎం రాధిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

